నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
15 జనవరి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



## పెద్ద ఎత్తున చిన్నారులకు భోగి పళ్ళ మహోత్సవం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భోగి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు భోగి పళ్ళ మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల పరిధిలోని దక్షిణ చిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారి పాలెం నదీపాయల నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళ మహోత్సవంలో 150 మంది చిన్నారులకు ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ భోగి పళ్ళు పోసి ఆశీర్వచనాలను అందచేశారు. ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామి వార్లకు నవవిధ అభిషేకాలు, అర్చనలు నిర్వహించి గోత్ర నామాలతో పూజలు జరిపారు. భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి, కుమారస్వాముల వారికి పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి వారి పుట్టలో పసుపు, కుంకుమ, పాలు, పండ్లు పోసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు స్వయంగా పర్యవేక్షించగా భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## వైభవంగా గోదారంగనాధుల కళ్యాణం




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భోగి పర్వదిన్నాన్ని పురస్కరించుకుని గీతామందిరంలో గోదారంగనాధ స్వాముల వారి శాంతి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసంలో చివరి రోజు అయిన ఆదివారం గీతా మందిర ఆలయ ఆగమ పండితులు అగ్ని హోత్రం వాసుదేవ బట్టాచార్యులు, నల్లూరి నరసింహామూర్తి బ్రహ్మత్వంలో కళ్యాణం నిర్వహించగా గ్రామ పంచాయితీ కార్యనిర్వాహణాధికారి తోట శ్రీనివాసరావు- వాణి దంపతులు కళ్యాణం నిర్వహించారు. తొలితగా గోదారంగనాధ స్వామి వార్లకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గోని శ్రీ విష్ణు, శ్రీ లక్ష్మీ సహస్ర నామ సోత్ర పారాయణం సామూహికంగా నిర్వహించారు. గోదాదేవి అమ్మవార్లకు కుంకుమ అర్చనలు నిర్వహించగా సువర్ణ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చక స్వామి దివి నరసింహామూర్తి ఆద్వర్యంలో భక్తులకు మంత్ర పుష్పం, తీర్థప్రసాదాలను వితరణ చేశారు. గోదాదేవి, రంగనాధ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో భాగంగా చిన్నారులకు భోగి పళ్ళు పోయగా పలువురు ఆశీసులు అందచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 1500 మంది భక్తులు పాల్గోని అన్నప్రసాదాలను స్వీకరించగా ఆలయ ధర్మకర్తలు వై శ్రీహరి బాబు, భోగాది రాములు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## ఇంటింటికి అయోధ్య రామ స్పర్శ అక్షింతలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ వ్యాప్తంగా ప్రతి ఇంటికి అయోధ్య రామ స్పర్శ అక్షింతలను వితరణ చేస్తున్నారు. అవనిగడ్డలోని గాలిగోపురం ఆవరణలో గల లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో ఆదివారం విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీనాధ్ ప్రాంత ఉపాధ్యక్షులు విశ్వ హిందు పరిషత్ పల్నాటి వెంకట స్వామి నాయుడు అధ్యక్షతన అయోధ్య అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామ కమిటీలకు దిశానిర్ధేశాలు చేసిన ఆర్.ఎస్.ఎస్ సంఘం, బిజెపి హిందు కార్యకర్తల సమన్వయంతో రెండవ వార్డులోని ప్రతి ఇంటికి అయోధ్య సీతారామచంద్రుల స్పర్శ అక్షింతలు, ప్రతిమ పత్రాలు, ధర్మాచార్య సంపర్క్, విశ్వహిందు పరిషత్ టిటిడి మండల ధర్మాచార్యులు అన్నపరెడ్డి కృష్ణ ఆద్వర్యంలో తీన్‌మార్ డప్పులు, మంగళవాయిద్యాలతో అక్షింతలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు లింగం బసవ శంకరరావు, బిజెపి నాయకులు జివి నగరాయులు, భోగాది చంద్రశేఖరరావు, భూపతి శ్రీనివాసరావు, గ్రామంలోని భక్త బృందం కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, వెంతురుమిల్లి నాయక్, చింతా నాగ సుధీర్, ధరావత్తు ధరణి సాయి, కొక్కిలిగడ్డ సందీప్, గురజా తిరుపతి, నాగినేని వెంకట రమణతో పాటు పెద్ద ఎత్తున రామభక్తులు పాల్గొన్నారు.

# భోగి మంటలు వేయడంలోపరమార్ధం ఏమిటి ?



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** హిందు సాంప్రదాయం ప్రకారం జరిగే పండుగలలో అతి ముఖ్యమైనది పెద్ద పండుగ సంక్రాంతి. సంక్రాంతికి ముందు రోజు భోగి పండుగను పురస్కరించుకుని భోగి మంటలు వేయడంలోని పరమార్థం భోగి పండుగ యొక్క విశిష్ఠ మనం తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. సూర్యుడు దక్షిణాయనంలో ఉండే చివరి రోజు భోగి. ఈ రోజు చలి తారా స్ధాయికి చేరి ఉంటుంది. కాబట్టి భోగి మంటలు వేసుకోమని సూచిస్తూ ఉంటారు. భోగి నాటికి ఉధృక్తంగా ఉండే చలి వల్ల క్రిమి కీటకాలు ప్రబలే అవకాశం ఉండటంతో భోగి మంటలు వాతావరణంలోనికి కాస్త వెచ్చదనాన్ని నింపుతాయి. దీంతో సంక్రాంతి నాటికి పంట కోతలు పూర్తి కావడంతో పోలాల నుండి పురుగు, పుట్ట కూడా ఇళ్ళ వైపుకు వస్తాయి. వీటిని తిప్పి కొట్టేందుకు కూడా భోగి మంటలు ఎంతగానో ఉపయోగపడతాయి. భోగి మంట వెనుక మరొక విశేషం కూడా ఉంది. సంక్రాంతి రోజు నుంచి సూర్యుడు ఉత్తరాయణంలోనికి మల్లుతాడు. దీని వల్ల ఎండ వేడిలో ఒక్కసారిగా చురుకుదనం మొదలవుతుంది. పరిసరాల్లోని ఉష్ణోగ్రతల్లో ఒక్క సారిగా వచ్చే ఈ మార్పును తట్టుకునేందుకు శరీరం ఇబ్బంది పడుతుంది. దీంతో జీర్ణసంబంధమైన సమస్యలు కూడా ఏర్పడతాయి. భోగి మంటలతో రాబోయే మార్పుకు శరీరాన్ని సన్నదం చేసేట్లుగా అవుతుంది. సంక్రాంతి పండుగ అంటే సంబరాల పండుగ. మన తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజులు ఎంతో కోలాహాలంగా జరిగే ఈ పండుగలలో మొదటి రోజున వచ్చేదే భోగి పండుగ. భోగి అంటే తొలినాడు అని అర్ధం ఉంది. భోగి రోజున ఇంటి ముందు మంట వేస్తే ఇంట్లో ఉండే దరిద్ర దేవతను తరిమినట్లేనని మన పూర్వికుల నమ్మకం. ఈ భోగి రోజున చిన్నారులే సంబరంలా జరుపుకుంటారు. తెల్లవారు జామున భోగి మంటలు వేయడం, సాయంత్రం భోగి పళ్ళు పోయించుకోవడంతో పిల్లలు హుషారుగా ఉంటారు. భగ అనే పదం నుండి మంటలు లేదా వేడిని పుట్టించడం అని అర్ధం. ధనుర్మాసం నెల అంతా ఇంటి ముందు ఆవు పేడతో పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడటంతో దేశవాలి ఆవు పేడ పిడకలను కాల్చడం వలన గాలి శుద్ధి అవ్వడంతో పాటు సూక్ష్మక్రిములు నశిస్తాయి. భోగి మంటలు పెద్దగా రావడానికి అందులో రవి, మామిడి, మేడి, మొదలైన ఔషద చెట్ల బెరడులను వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యిని సైతం జోడిస్తారు. ఈ ఔషద మూలికలు ఆవు నెయ్యి, ఆవు పిడకలను కలిపి కాల్చడం వలన విడుదల అయ్యే గాలి అతి శక్తి వంతమైనదని, మన శరీరంలోని 72 వేల నాడులకు ప్రవేశించి శరీరాన్ని శుభ్రపరుస్తుంది. దీంతో భోగి మంటలలో పాల్గోనే సాంప్రదాయం వల్ల వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని సిద్దిస్తుందని మన పూర్వికులు తెలిపారు. భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని దివిసీమ వ్యాప్తంగా నాలుగు కూడలిల రహదారుల్లో పెద్ద ఎత్తున భోగి మంటలు వేయగా కొన్ని ప్రాంతాల్లో 30 అడుగులు మించి భోగి మంటలు ఎగిసి పడగా యువత ఎక్కువగా కేరింతలు కొడుతూ సెల్ఫీ పోటోలు దిగారు.

# రైతులకు ఉపయోగపడే జీవోలనే అమలు చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కార్పోరేటర్లకు భూమిని ఉచితంగా అప్పచెప్పడం కోసం ప్రభుత్వం భూ హక్కుల చట్టాన్ని (ఏపి టైటిలింగ్ యాక్ట్) అమల్లోనికి తీసుకువచ్చిందని ఈ చట్టంతో రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని ప్రభుత్వం నమ్మపలుకుతుందని, వాస్తవానికి ఇది రైతులకు, భూమి హక్కుదారులకు వ్యతిరేకంగా ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం గాంధీక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో భోగి మంటలు నిర్వహించి ఈ భోగి మంటలలో జీవో నెం 572 పత్రాలను దహనం చేసి మండలి మాట్లాడారు. ఈ చట్టం పూర్తి స్ధాయిలో అమల్లోనికి వస్తే రాజకీయంగా పలుకుబడి కలిగిన వారు అసైండ్ ల్యాండ్స్, పేదల భూములు తమకు అనుకూలమైన వారికి బదలాయించుకునే అవకాశం ఉందని భూ యజమానుల సమస్యలను హై కోర్టు వరకు తీసుకువెళ్ళి పరిష్కారం చేసుకోవడం సాధ్యపడదని,బిజెపి ప్రభుత్వం నీతి అయోగ్ కనుసన్నలలో రూపొందించిన చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందని,ప్రజలు అంతా ఈ చట్టాన్ని తిప్పి కొట్టాలని అప్పుడే మన భూమి మన చేతిలో ఉంటాయని ఈ జీవోను ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేయాలని మండలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, బిసి నాయకులు మోగావత్తు గోపి, పార్టీ సీనియర్ నాయకులు మండలి రాం మోహన్‌రావు, బచ్చు రఘునాధ్, గుడివాక నరహరి పలువురు పాల్గొన్నారు.

# నాలుగో రోజు జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన





### విజేతలుగా నిలిచిన ఎడ్ల యజమానులకు జ్ఞాపికలు అందజేత

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కొడాలి నాని-చిన్ని సోదరుల ఆధ్వర్యంలో గుడివాడ కే కన్వెన్షన్ ప్రాంగణంలో ఎన్టీఆర్ 2 వైఎస్సార్ సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన నాలుగో రోజుకు చేరుకున్నాయి. వృషభరాజాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన పామర్రు ఎమ్మెల్యే కైలె అనిల్ కుమార్, కొడాలి చిన్నితో కలిసి జూనియర్స్ విభాగంలో ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుపోషకులకు ఎమ్మెల్యే అనిల్ జ్ఞాపికలు అందజేశారు. ప్రదర్శనలను తిలకించేందుకు గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది రైతులు, ప్రజానీకం రావడంతో కేకన్వెన్షన్ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. పశుపోషకులను ప్రోత్సహిస్తు, సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిస్తూ ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుల ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషకరమని ఎమ్మెల్యే అనిల్ హర్షం వ్యక్తం చేశారు.

సంక్రాంతి సంబరాల్లో ఎంపీపీ ఆదాం, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగమణి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు పాలేటి చంటి, గాదిరెడ్డి రామలింగారెడ్డి, గొళ్ళ సోమేశ్వరరావు, ట్రస్టు సభ్యులు పాలడుగు రాంప్రసాద్, వల్లభనేని బానుప్రకాష్, ప్రదర్శనల రిఫరీ రాధాకృష్ణ ప్రసాద్, పశుపోషకులు, రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం దేశానికే స్ఫూర్తిదాయకం





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం దేశానికే స్ఫూర్తిదాయకమని విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు అన్నారు. డాక్టర్ డీఆర్కే ప్రసాద్.. డాక్టర్ పద్మావతిల నేతృత్వంలో చేపట్టిన స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం 3000 రోజులకు చేరిన సందర్భంగా ఆదివారం స్థానిక గంగులవారిపాలెం రోడ్లోని సన్ఫ్లవర్ స్పెండర్ సిటీవద్ద జరిగిన కార్యక్రమంలో మాధవరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన స్వగ్రామం పెదమద్దాలి గ్రామానికి చెందిన వైద్యులు డీఆర్కే ప్రసాద్ స్వచ్ఛ ఉద్యమాన్ని కొనసాగిస్తున్న విషయం తెలుసుకుని చల్లపల్లికి వచ్చినట్లు తెలిపారు. ఒక రోజో, ఏడాదో కాకుండా మూడు వేల రోజులు స్వచ్ఛఉద్యమం కొనసాగించటం సామాన్యమైన విషయం కాదన్నారు. డీఆర్కే దంపతులు అంకితభావం, సేవాతత్వం, త్యాగం కారణంగానే ఇన్ని రోజులు కొనసాగించగలిగారన్నారు. వైద్యులుగా వారు సంపాదించిన ఆదాయాన్ని గ్రామానికి ఖర్చుచేయటం ఎంతో గర్వకారణమనీ, ఇలాంటి స్ఫూర్తివంతమైన ప్రయోగం ఇంకోటి ఉంటుందని అనుకోవటం లేదన్నారు. సర్పంచ్ కృష్ణకుమారి, అధికారులు, గ్రామస్థుల సహకారం అభినందనీయమనీ, డీఆర్కే దంపతుల అడుగుల్లో అడుగులు వేస్తూ స్వచ్ఛసేవ చేసే వారు ధన్యులని అభినందించారు. స్వచ్ఛ ఉద్యమానికి నాయకత్వం వహించిన డీఆర్కే.. పద్మావతి దంపతులు ఆదర్శ సేవాభావానికి నిదర్శనమన్నారు. స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం గురించి నలుగురికీ చెప్పటం నాధర్మంగా భావిస్తాననీ, స్వచ్ఛాంధ్ర మిషన్ వారి సహకారం లభించేలా కృషిచేస్తానని తెలిపారు. చల్లపల్లిని సందర్శించటం మళ్లీ ప్రజాసేవలోకి వచ్చినట్లుగా అనిపిస్తోందన్నారు.

తొలుత డీఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ, స్వచ్ఛ ఉద్యమ ప్రస్థానాన్ని వివరించారు. స్వచ్ఛ కార్యకర్తల నిస్వార్థ శ్రమతో స్వచ్ఛ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ తోడ్పాటు, దాతల సహకారం, ప్రజల భాగస్వామ్యం మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సారధి డాక్టర్ పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి,కార్యదర్శి పివి.మాధవేంద్రరావు, ఏ.రాజేంద్రప్రసాద్, అడపా గురవయ్యలు ప్రసంగించగా, విశ్రాంత పీఈటీ దాసరి రామ్మోహనరావు, దాసరి స్నేహ, డాక్టర్ వరప్రసాద్, ప్రాతూరి శాస్త్రి, టి.సాంబశివరావు, మండవ బాలవర్ధిరావు, దాసి సీతారామరాజు, సబ్బినేని బోసు, తూము వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. తొలుత గంగులవారిపాలెం రోడ్లో విశ్రాంత సీఎస్ మొక్కను నాటి నీరుపోశారు.

## ఘనంగా శ్రీ రంగనాథ స్వామి దివ్య కళ్యాణం



**నందిగామ, జనవరి 14, మేజర్ న్యూస్:** మండలం లోని పల్లగిరి గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఆదివారం భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ గోదా సమేత శ్రీ రంగనాథ స్వామి వారి దివ్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొత్త హనుమేశ్వరావు, పబ్బతి సీతారామ గుప్తా, సూరి రాంబాబు పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ వేదికపై శేష వాహనంపై అర్చక స్వాములు పరాశరం పవన్ కుమార్ ఆచార్యుల వేదమంత్రోచ్ఛారణ నడుమ శ్రీ గోదా సమేత శ్రీ రంగనాథ స్వామి దివ్య కళ్యాణం కన్నుల పండుగ జరిగింది, ఎమ్మెల్సీ మెండితోక అరుణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ కు స్వామివారి శేషవస్త్రం ప్రసాదాలను అందజేశారు, పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నందిగామ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆర్ ఐ ఈ ఓ వాసిరెడ్డి భూపాల్ పర్యవేక్షణలో కళ్యాణ వేదికపై శ్రీ గోదా సమేత శ్రీ కృష్ణమూర్తి దివ్య కళ్యాణం కన్నుల పండుగ జరిగింది.పలు గ్రామాలలోని వైష్ణవ దేవాలయంలో గోదా కళ్యాణం వైభవంగా నిర్వహించారు.

## భోగిమంటల్లో జీవో 2 ప్రతులు దగ్ధం



**గుడివాడ, మేజర్ న్యూస్:** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 34వ రోజు సమ్మె సందర్భంగా భోగిమంటలు వేసి అందులో జీవో 2 ని రద్దు చేయాలని, ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని జీఓ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆసిపి రెడ్డి అంగన్వాడి వర్కర్స్ నాయకులు నగీన శిరీష నాగమణి వాణి గీత ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జీవో కాపీలను దగ్ధం చేసిన అంగన్వాడి కార్మికులు



**నందిగామ, జనవరి 14, మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రభుత్వం తీసుకువచ్చిన జిఓ జీవో నెంబర్ రెండు ఎస్మా చట్టం కాపీలను సిఐటియు ఆద్వర్యంలో అంగన్వాడీ కార్మికులు ఆదివారం నందిగామ ఆర్డీఓ కార్యాలయం వద్ద బోగి మంటలు వేసి దగ్దం చేశారు. బోగి పళ్ళు పోసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జానపద నృత్యాలు చేసుకుంటూ నిరసన తెలిపారు.సిఐటియు జిల్లా కార్యదర్శి సుధాకర్,సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ 34 రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం తగదన్నారు. ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సిఐటియు నాయకులు షేక్ లాల్ అహమ్మద్ గౌస్, కర్రి వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సరళ, సుజాత,వెంకట్రావమ్మ, పుల్లమ్మ, విజయ,పిచ్చిమ్మ, వాసవి, పలువురు పాల్గొన్నారు..

## గోదారంగనాథ స్వామి వార్లకు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గోదారంగనాథ స్వామి వార్లకు కోదండ రామాలయంలో భక్తులు సామూహిక పూజలు నిర్వహించారు. 3 వ వార్డులోని కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు క్రోవి శ్రీరామమూర్తి వేద మంత్రోఛ్చారణల నడుమ ఆదివారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రతి రోజు ఉదయం గత నెల రోజులుగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా రామనామ సంకీర్తన అత్యంత వైభవంగా జరుపగా, నన్నపనేని సత్యనారాయణ– కృష్ణ కుమారి దంపతులు గోదాదేవి, రంగనాధ స్వామి వార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు గోదారంగనాథ స్వామి వార్ల పూజలు, కళ్యాణంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపాకటాక్షాలు పొందారు.



## వైభవంగా గోదా రంగనాధుల కళ్యాణం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ధనుర్మాసోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక శ్రీగరుడ ఆంజనేయ సహిత శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం గోదా రంగనాధుల కళ్యాణోత్సవం నయనానందకరంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం ధన్వంతరాచార్యులు నేతృత్వంలో వేదపండితులు కళ్యాణోత్సవాన్ని జరిపించారు. ప్రవాస భారతీయులు డా.దండమూడి రాజేంద్రప్రసాద్ జాన్సీలక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ ప్రతినిధులు మోపిదేవి ద్వారకానాథ్, పత్రి హనుమంతరావు, నూజెళ్ల బాబు, ఉప్పాల ఏడుకొండలు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక శ్రీఆర్యవైశ్య సంఘ భవనంలోని గీతామందిరంలో గోదాకృష్ణ కళ్యాణం జరిగింది. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు వాసవీక్లబ్ ప్రతినిధులు 150 మొక్కలను అందచేశారు. తమ్మన సతీష్ కుమార్, కొల్లిపర సాంబశివరావు, కొత్తన శ్రీను తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## వెనిగండ్లతో కలసి లోకేష్‌ని కలిసిన యలవర్తి



**గుడివాడ, మేజర్ న్యూస్:** టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ని పార్టీ గుడివాడ ఇంఛార్జి వెనుగండ్ల రాముతో కలిసి మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆదివారం కలిశారు. మున్సిపల్ చైర్మన్‌గా గుడివాడను అభివృద్ధి చేసిన మీలాంటి వాళ్ల క్రీయాశీల రాజకీయాలకు దూరంగా ఉండటం పార్టీకి మంచిది కాదని లోకేష్ సూచించారు. గుడివాడలో టీడీపీ గెలుపుకు కృషిచేయాలని యల వర్తికి లోకేష్ తెలిపారు. గుడివాడలో టీడీపీ గెలుపుకు అహర్నిషలూ కృషిచేస్తానని లోకేష్‌కు యలవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసీ కూడా పాల్గొన్నారు.

## తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకు అమెజాన్ ఇండియా సహాయం

**గుంటూరు, జనవరి 14, మేజర్ న్యూస్ :** తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌పై మిచాంగ్ తుఫాను విధ్వంసక ప్రభావం నుంచి తక్షణమే ఉపశమనం కలిగించేందుకు, ప్రభావిత వర్గాలకు క్లిష్టమైన సామాగ్రిని అందించడానికి అమెజాన్ ఇండియా తన విపత్తు సహాయ నెట్‌వర్క్‌ను వేగంగా యాక్టివేట్ చేసింది. రిసోర్స్ సెంటర్ ఫర్ పార్టిసిపేటరీ డెవలప్‌మెంట్ స్టడీస్, యే ఇండియా, స్వస్తి, అసోసియేషన్ ఫర్ ది సోషల్, ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ యాక్టివిటీస్ ఫర్ ది పూర్ కమ్యూనిటీస్, గ్లోబల్ రిలీఫ్ యాక్టివిటీస్ ఆఫ్ పూర్ అండ్ ఎక్యుమెనికల్ సొసైటీ, యునిసెఫ్ లతో సన్నిహితంగా పని చేసింది. అమెజాన్ ఇండియా ఇప్పటికే వెయ్యి షెల్టర్ కిట్‌లు, దాదాపు 2500 రేషన్ కిట్‌లు, 2000 రెడీ టు ఈట్ మీల్స్, 600 టార్పాలిన్ షీట్‌లు, దాదాపు 3000 బ్లాంకెట్‌లను చెన్నై, చెంగల్‌పట్టు జిల్లా, చిత్తూరు జిల్లాలోని బాధిత వర్గాలకు అందించింది.

### రామన్నపూడి, తట్టివర్రు గ్రామాల్లో..

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలంలోని రామన్నపూడి, తట్టివర్రు గ్రామాల్లో సర్పంచ్ మీగడ మురళీధర్, గంజి నిర్మల కుమారి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటరమణ, యంపిటిసి సభ్యులు గుంజ వంశీధర్, వ్యవసాయ కమిటీ సభ్యులు మసిముక్కు నరసింహారావు, ఈఓఆర్డీ డి.వెంకటేశ్వరరావు, వివిధ మండల స్థాయి అధికారులకు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్‌కి పట్టిన కీడు తొలగాలి



**నందిగామ, జనవరి 14, మేజర్ న్యూస్:** కీడు తొలగాలి – ఏపీ వెలగాలి అన్న సంకల్పంతో ఆది వారం తెల్లవారు జామున నందిగామ పట్టణ కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఇంటి ఆవరణ ముందు స్థానిక తెదేపా నేతలతో కలిసి భోగి మంటలు వేశారు.అందులో రాష్ట్ర సమస్యల ఫోటోలు, జగన్ రెడ్డి అబద్ధపు హామీలు,జగన్ దారుణాల ఫోటోలను భోగి మంటల్లో వేసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తగలబెట్టారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రం మరలా తిరిగి పూర్వ వైభవం తో వెలుగులు నిండాలి భోగి సంకల్పం" కార్యక్రమంలో రాష్ట్ర సమస్యల ఫోటోలు, జగన్ రెడ్డి అబద్ధపు హామీలు, జగన్ చేసిన దారుణాలను వాటి పత్రులను భోగిమంటల్లో వేసి తగలబెట్టడం జరిగిందన్నారు. ఈ సంక్రాంతి తో మనకున్న చెడు తొలగి పోవాలని కోరుకుంటూ ఈ "భోగి సంకల్పం" అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాలను తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ



**నందిగామ, జనవరి 14, మేజర్ న్యూస్:** పట్టణ శివారు పల్లగిరి వద్ద – ఐతవరం వద్ద ఏర్పాటుచేసిన సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి.సంక్రాంతి ప్రజలందరికీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి.జీవహింస లేకుండా సాంప్రదాయ పోటీలు నిర్వహించుకోవాలి.. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు జరపాలి.ప్రతి ఏటా నందిగామ నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుంది.సంక్రాంతి సంబరాల్లో యువకులు వివాదాల జోలికి పోకుండా సోదరభావంతో మెలుగుతూ వేడుకలు నిర్వహించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రదర్ జోసెఫ్ తంబి ఉత్సవాలలో ప్రత్యేక పర్యవేక్షణ



గన్నవరం (ఉంగుటూరు), జనవరి 14, మేజర్ న్యూస్ : ఉంగుటూరు మండలం, పెద అవుటపల్లి గ్రామంలో ఈ నెల 13 నుండి 16 వరకు నిర్వహింపబడుచున్న బ్రదర్ జోసెఫ్ తంబి ఉత్సవాల లో ప్రత్యేక పర్యవేక్షణ. ప్రధానంగా పారిశుధ్యం, త్రాగునీరు, బందోబస్తు, ఆరోగ్యం ఇతర పనులపై ఉంగుటూరు ఎంపీడీవో శేషగిరిరావు పర్యవేక్షణలో కట్టుదిట్టంగా నిర్వహింపబడుచున్నదని తెలిపియున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక పారిశుధ్య సిబ్బంది ని నియమించి గంటకు గంటకు పర్యవేక్షణ జరుగుతుందని, బ్రదర్ జోసెఫ్ తంబి ఉత్సవాలకు ఎటువంటి ఆటంకములు లేకుండా 20 మంది పంచాయతీరాజ్ సిబ్బందితో 24 గంటలు వారికి కేటాయించిన తేదీలలో ఆయా సమయాల్లో హాజరై ఎప్పటికప్పుడు నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

## స్టేడియం కార్మికులకు దుస్తులు, మిఠాయిలు పంపిణీ చేసిన ఆర్కే



**గుడివాడ, మేజర్ న్యూస్:** సంక్రాంతిని పురస్కరించుకుని మాచర్ల రామకృష్ణ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం లోని కార్మికులకు దుస్తులు, మిఠాయిలు అందజేశారు. తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని, ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని కార్మికులకు నూతన వస్త్రాలు, మిఠాయిలు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వారియర్స్ మీరా షరీఫ్, నూనె అయ్యప్ప, గంట ఆంజనేయులు, చరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లోగిలి సంతోషంగా తుల తూగాలి

### అభివృద్ధి సాధించేందుకు జిల్లా యంత్రాంగం పునరంకితం కావాలి : జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీ రావు







**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ప్రతి లోగిలి సంతోషంగా సిరి సంపదలతో తుల తూగాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆకాంక్షించారు. సంక్రాంతి పండగ ను పురస్కరించుకుని ఆది వారం కలెక్టర్ నివాసం లో అత్యంత వైభవంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. రంగు రంగుల ముగ్గులు చెరుకు గడలు కోడి పుంజు కూతలు గంగి రెద్దుల ఆటలు హరి దాసు కీర్తన లతో కలెక్టర్ నివాస ప్రాంగణం సంక్రాంతి శోభ తో గ్రామీణ వాతావరణం వుట్టి పడింది. కలెక్టర్ సతీమణి భీమవరం కలెక్టర్ పి.ప్రశాంతి స్వయంగా రంగవల్లు వేసి శోభాయమానం తీసుకు వచ్చారు. కలెక్టర్ తెల్లటి పంచె లాల్చీ దరించడం తో తెలుగు దనం వుట్టిపడింది. తల్లి యితర కుటుంబ సభ్యుల తో కలసి సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేశారు. గంగిరెద్దులకు కలెక్టర్ స్వయంగా ఆహారాన్ని అందించారు. శాస్త్రోక్తంగా దంపతులు పూజలు నిర్వహించారు.

వేడుకల అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన శక్తిని ఇవ్వాలని భగవంతుని కోరుకున్నానని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో వ్యవసాయం, పశు పోషణ, విద్య, ఉపాధి, వైద్యం, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించేందుకు జిల్లా యంత్రాంగం పునరంకితం కావాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రతి ఉద్యోగి మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలన్నారు.ప్రజల జీవితాలు అనందమయం కావాలని పాడి పంటలు సిరి సంపదల తో విరజిల్లాలనీ జిల్లా కలెక్టర్ డిల్లీ రావు ఆకాంక్ష ను వ్యక్తం చేశారు.

## చివరికి కోడే గెలిచింది...





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పర్వదినానికి ముందు పోలీసు బాసులు జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేసిన హెచ్చరికలు నీటి మీద రాతలుగా మారాయి. జూద క్రీడలు నిర్వహించి తీరుతామని నిర్వాహకులు చెప్పిన మాటలే అక్షర సత్యాలుగా మిగిలాయి. దివిసీమ వ్యాప్తంగా మూడు రోజుల పాటు జూద క్రీడలు నిర్వహించేందుకు భారీ స్థాయిలో అనుమతులు ఇచ్చినట్లు తేటతెల్లం అవుతుంది. దివిసీమలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో పెద్ద ఎత్తున ఫ్లడ్ లైట్‌ల వెలుగులలో జూద క్రీడలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేయడంతో కోడి పందాలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలతో భోగి, సంక్రాంతి, కనుమ రోజులలో కోట్లాది రూపాయలు చేతులు మారే అవకాశం బహిరంగంగానే కనిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలు సైతం కోడి పందాలు తిలకించేందుకు కోడి పందాల బరుల్లో కుర్చీలలో ఆసీనులు అయ్యారు. కోడి పందాలు భారీ స్థాయిలో నిర్వహించడంతో కోడి వంతు నెత్తురు ఒడియడం తన వంతైంది. మొత్తం మీద ఫ్లడ్ లైట్ వెలుగులలో జూద క్రీడలు నిర్వాహకులకు మూడు పువ్వులు ఆరు కాయల్లా విరజిల్లుతున్నాయి.



## కోడిపందాల కోలాహలం

**చల్లపల్లి – మేజర్ న్యూస్ :** సంక్రాంతి పర్వదినం వచ్చిందంటే చాలు అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినా నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో పందెం బరిలు మాత్రం ఎంచక్కా వెలిసిపోతాయి. ఆదివారం భోగి పర్వదినం రోజునే గ్రామాల్లో పందెం బరిలు వెలియటంతో పందెంరాయుళ్లు క్యూలు కట్టారు. ఆదివారం కూడా కావటంతో ప్రజలు పెద్దఎత్తున జూదాల్లో పాల్గొన్నారు. చల్లపల్లి మండలం వెలివోలు గ్రామంలో కరకట్ట దిగువన కోడిపందేల బరులు ఏర్పాటుచేశారు. దీంతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది.

# 'కామినేని బేబీ బ్లిస్'తో గర్భిణీలకు అధునాతన వైద్యసేవలు




**విజయవాడ, జనవరి 14, మేజర్ న్యూస్ :** గర్భం అనేది స్త్రీలకు చాలా ప్రత్యేకమైన విషయం. గర్భిణీగా ఉన్న సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ కామినేని హాస్పిటల్ అధునాతన వైద్య సేవలను కామినేని బేబీ బ్లిస్ పేరుతో అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దీనిలో తల్లి, శిశువుల ఆరోగ్య సంరక్షణకు అవసరమైన అన్నీ జాగ్రత్తలను నిపుణులతో కూడిని డాక్టర్ల బృందం తీసుకుంటుంది. గర్భం ఆశించే తల్లులకు భరోసానిచ్చేలా ఈ కామినేని బేబీ బ్లిస్ ను యాజమాన్యం అందుబాటులోకి తీసుకుని వచ్చింది. సమగ్ర గర్భధారణ సంరక్షణ ప్రాముఖ్యతను గుర్తిస్తూ కామినేని ఆసుపత్రి ఈ సంపూర్ణ, వ్యక్తిగతీకరించిన కార్యక్రమంతో మాతృ ఆరోగ్యాన్ని విప్లవాత్మకంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. కామినేని బేబీ బ్లిస్ సేవల కింద అనుభవజ్ఞులైన ప్రసూతి వైద్యులతో రెగ్యులర్ చెకప్‌లు, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ అల్ట్రాసౌండ్ స్కాన్‌లు, తల్లి, నవజాత శిశువులకు రక్త పరీక్షలు, వ్యక్తిగతీకరించిన ప్రినేటల్ న్యూట్రిషన్, వ్యాయామ ప్రణాళికలు, డెలివరీ వంటి సేవలను చేరిచినట్లు యాజమాన్యం పేర్కొంది.

కామినేని హాస్పిటల్స్‌లోని లాపరోస్కోపిక్ సర్జన్, కన్సల్టెంట్ ప్రసూ తి శాస్త్రం, గైనకాలజిస్ట్ డాక్టర్ బీ. శాంతి ప్రియ మాట్లాడుతూ.. గర్భధారణ సమయంలో ప్రత్యేక సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "గర్భధారణ అనేది స్త్రీ జీవితంలో ఒక ప్రత్యేకమైన, సున్నితమైన దశ, సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడం చాలా అవసరం. కామినేని బేబీ బ్లిస్ అనేది ప్రతి తల్లికి సంతోషకరమైన, ఆరోగ్యకరమైన గర్భధారణ ప్రయాణాన్ని నిర్ధారించడానికి మా నిబద్ధతకు నిదర్శనం. అందించడంలో మేము విశ్వసిస్తున్నాము. కాబోయే తల్లుల మానసిక, శారీరక శ్రేయస్సుపై దృష్టి సారిస్తూ వైద్యపరమైన నైపుణ్యానికి మించిన వ్యక్తిగత సంరక్షణ." కామినేని బేబీ బ్లిస్ ప్యాకేజీ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ జి మధురిక, డాక్టర్ చిట్టూరి వెంకట సాయి అఖిల్, డాక్టర్ ఏ. కృష్ణకాంత్ లు పాల్గొన్నారు.

# మాట ఇస్తున్న అమరావతి రాజధాని.. టిడిపి అధినేత చంద్రబాబు



## బంగారు రాజధాని నిర్మించుకుందాం..జనసేన అధినేత పవన్ కళ్యాణ్



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి చిరస్థాయిగా నిలిచిపోతుందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు ఆదివారం రాజధాని అమరావతిలోని తుళ్లూరు మండలం మందడం గ్రామంలోని గోల్డెన్ రూల్ హై స్కూల్ ప్రాంగణంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబు నాయుడు భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభలో ఆయన మాట్లాడుతూ అమరావతి అజరామమై వెలుగొందుతుందని దీంట్లో ఎటువంటి సందేహం లేదని అన్నారు అదేవిధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ బంగారు రాజధాని నిర్మించుకుందామని రాజధాని రైతుల సంకల్పం త్యాగం నెరవేరుతుందని అన్నారు ఈ రాష్ట్రానికి పట్టిన చీడ కీడు చెడు త్వరలోనే తొలగిపోతాయని తప్పకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో నిలుస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు రాజధాని ప్రజల ఆకాంక్ష వారి ఒక్కరిదే కాదని ఐదు కోట్ల ఆంధ్రులదని తప్పకుండా వారి కలనెర వేరుతుందని ఈ రాష్ట్ర ప్రజల ఆకాం క్షలు అభివృద్ధి నెరవేరుతాయని పవన్ కళ్యాణ్ తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెం టరీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వర్ల రామయ్య మాగంటి బాబు కొలికపూడి శ్రీనివాసరావు జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాదెండ్ల మనోహర్ బైన బోయిన శ్రీనివాసరావు అమరావతి జేఏసీ నేతలు పువ్వాడ సుధాకర్ రావు పులి చిన్న తదిత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనసేన పార్టీ నేతలు అమరావతి జేఏసీ నేతలు మహిళలు రైతు కూలీలు పెద్ద ఎత్తున భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్‌లో రూ 3 లక్షలతో 5వ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



తాడేపల్లి మేజర్ న్యూస్: నారా లోకేష్ సొంత నిధులతో తాడేపల్లి పట్టణం మహానాడు 18వ రోడ్డులోని సుందరయ్య నగర్ లో రూ. 3 లక్షలతో ఏర్పాటు చేసిన అత్యధునాతన మినరల్ వాటర్ ప్లాంటును తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకవేశ్వరరావులు టీడీపీ, జనసేన నాయకులతో కలిసి ఆదివారం ఉదయం ప్రారంభించారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల సుందరయ్య నగర్ నివాసితులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్ నియోజకవర్గంలో జలధార పేరుతో తాగునీటి కష్టాలను తీర్చుతున్నారని అన్నారు. తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలకు సురక్షిత మంచినీరు ఉచితంగా అందించేందుకు నారా లోకేష్ జలధార పేరుతో మొత్తం 5 మినరల్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ప్లాంట్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్లాంట్ నిర్వహణకు ఆపరేటర్‌ను కూడా నియమించడం జరుగుతుందన్నారు. అధికారంలో లేనప్పటికీ నారా లోకేష్ నియోజకవర్గ ప్రజలకు చేరువగా ఉన్నారని అన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంగళగిరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద ప్రజల అభివృద్ధికి నారా లోకేష్ కృషి చేయాలని కోరారు. ఒక్క అవకాశమంటూ గద్దెనెక్కి, గాలి మాటలతో ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపుదామన్నారు. గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రజలకు సేవ చేయకుండా వ్యాపారాలు చేసుకోవడానికి వెళ్ళిపోతే ఓటమి చెందిన లోకేష్ నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. పక్కనే సీఎం జగన్ ఇళ్లు ఉన్నప్పటికీ పేద ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. టీడీపీ – జనసేన అభ్యర్థులను గెలిపించుకొని మంగళగిరి నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకుందామని అన్నారు. నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ నారా లోకేష్ సమాజమే దేవాలయం.. ప్రజలే నా దేవుళ్ళు' అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో నారా లోకేష్ నియోజకవర్గ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు నిరంతరం ప్రజల పక్షాన జగన్ ప్రభుత్వం మీద పోరుడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏకపక్షంగా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తాడేపల్లి రూరల్ మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్థసారథి, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, దారా దాసు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, కారంపూడి అంకమ్మరావు, మేకా పుల్లారెడ్డి, కాటబత్తుల నిర్మల, గోర్ల వేణుగోపాల్ రెడ్డి (7), అద్దంకి మురళీ, అన్నె కుసుమా, బెజ్జం రామకృష్ణారావు, ఎం ఈశ్వరి, మాళవిక, బెజ్జం కుమార్, కుర్రాపాటి విజయ్ కుమార్, దర్శి హరికృష్ణ, ఇట్టా భాస్కర్, గాదె శ్రీనివాసరావు, చిన్నపోతుల చిన్నా, షేక్ నాగుల్ మీరా, పఠాన్ జానీఖాన్, షేక్ నాగుల్ మీరా(మందడం), కాటం ఆంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లిసంక్రాంతి శుభాకాంక్షలులితెలిపిన - ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు, మేజర్ న్యూస్ : భోగభాగ్యాలు, పాడి పంటలు, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు, ఆయురారోగ్యాలతో అన్ని వర్గాల ప్రజలు వర్ధిల్లాలన్న ఆకాంక్షను ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మనస్ఫూర్తిగా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి సందర్భంగా, సీఎం జగన్ సుపరిపాలన మరో 30 సంవత్సరాల పాటు అప్రతిహతంగా కొనసాగాలనీ... తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలనీ... అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ఏపీ ఎళ్ళవేళలా హ్యాపీగా ఉండాలనీ... పేదల కుటుంబాల్లో మరిన్ని ప్రగతి కాంతులు విరబూయాలనీ... లేళ్ళ అప్పిరెడ్డి అభిలషించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగిన సంక్రాంతి వేడుకలకు లేళ్ళ అప్పిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా అక్కడ జరిగిన కార్యక్రమాల్లో లేళ్ళ అప్పిరెడ్డి భాగస్వామ్యం అయ్యారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి నేత సందీప్



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఊరూ వాడా ఒక్కటై.. బంధు మిత్రులు ఏకమై.. అంబరమంత సంబరంగా జరుపుకొనే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. అని వైసిపి సీనియర్ నేత శృంగార పాటి సందీప్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు భోగి మంటల సాక్షిగా చెడును దహనం చేసి.. సంతోషాల కాంతిని ఇంటి నిండా నింపుకొని.. సుఖ సంతోషాలతో.. విజయా నందాలతో ప్రతి ఒక్కరూ అడుగులు ముందుకు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

# రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారుకుల, మతాల కొట్లాటలు లేని.రాజకీయ విద్వేషాలు కానరాని. దుర్గుణాలు, దారుణాలు లేని సమాజం తిరిగి రావాలని. మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు తెలుగు ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆనందంగా, ఒకే కుటుంబంగా బ్రతికే సమసమాజం తిరిగి ఉదయించేలా, స్వచ్ఛమైన పల్లెటూళ్ళ ముంగిళ్ల లోగిళ్ళు విలసిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి ఇంటా సంక్రాంతి సంబరాలు వెల్లి విరియాలని రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నన్నారు.

# 34వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



తుళ్లూరు మేజర్ న్యూస్ : అంగన్వాడీల మీద తీసు కువచ్చిన ఎస్మా చట్టాన్ని తక్షణం ఉపసంహరించు కోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా కార్యదర్శి డి రమాదేవి డిమాండ్ చేశారు ఆదివారం మండల కేంద్రం తుళ్లూరులోని లైబ్రరీ సెంటర్ వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరసన దీక్షలో ఆమె పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించారు అంగన్వాడీ టీచర్లకు ఇస్తున్న నోటీసులను నిలిపివేయాలని డిమాండ్ చేశారుప్రభుత్వ తాటాకు సప్పుడులకు అంగన్వాడీలు బెదిరిపోరని అన్నారు34 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే వారిసమస్యలు పరిష్కరించాల్సింది పోయి బెదిరింపులకు గురి చేయడం దుర్మార్గమని అన్నారుఅంగన్వాడీల న్యాయమైన సమ్మెకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారుఅంగన్వాడీల కు నాణ్యమైన సరుకులు సరఫరా చేయడం చేతగాని రాష్ట్ర ప్రభుత్వం, ఆ నెపాన్ని అంగన్వాడీల మీద వేస్తుందని అన్నారు రోజు రోజుకి నిత్యవసర వస్తువులధరలు పెరిగి పోతు ఉంటే వాటిని తగ్గించడం చేతగాని పాలకులుధరల పెరుగుదలకు అనుగుణంగా అంగన్వాడీల జీతాలు పెంచమంటే మా దగ్గర డబ్బులు లేవని చెప్పడం సిగ్గు చేటు అని అన్నారుపైగా ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే జీతాలు పెంచుతామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారుఅంగన్వాడీల సమస్యలు పరిష్క రించమంటే పరిష్కరించడం చేతగాని ప్రభుత్వం వారిపై దుష్ప్రచారం చేయడం సరైనది కాదని అన్నారుప్రభుత్వం ఈప్పటికైనా మొండి వైఖరి వీడి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించా లని లేకపోతే అంగన్వాడీలు ఆమరణ దీక్ష చేపట్టేందుకు కూడా వెనకాడేది లేదని అన్నారుఅం గన్వాడీ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడక పోతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అంగన్వాడీలు శంకరగిరి మాన్యాలు పట్టిస్తారని రమాదేవి హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి ఎం భాగ్యరాజు, సిఐటియు నాయకులు పేరం బాబురావు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు స్వర్ణలత కరీమున్ యూనియన్ నాయకులు రజని అన్నామని విజయలక్ష్మి సునీత శంషాద్ తులసి సరళ మనీ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చీకటి పాలన పోవాలి వెలుగులు రావాలి : మెహమ్మద్ నసీర్



గుంటూరు మేజర్ న్యూస్ : బోగి పండుగ సందర్బంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం పాత గుంటూరు సుద్దపల్లి డొంక ప్రాంతం లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అధికారం లో కి వచ్చాక తెచ్చిన చీకటి జీవోలను స్థానిక ప్రజలు టీడీపీ నాయకులు తో కలిసి జీవో పేపర్లను మంటలో వేసి దహనం చేసి గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతూ పనికి రాని వస్తువులను, చేడుకలిగించే వస్తువులను బోగి మంటల్లో అహుతి చేసి మంచి చేకూరాలని అలాగే జగన్ రెడ్డి వచ్చాక రాష్ట్రంలో అరాచక పాలన సాగించటానికి తెచ్చిన చీకటి జీవో లను ఈ రోజు బోగి మంటల్లో వేసి దహనం చేసి జగన్ రెడ్డి నియంత పాలనను తరిమికొట్టాలని రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయి రాష్ట్రం లో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అందరికి బోగి సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాని తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గాలి సతీష్,యల్లావుల అశోక్,%ంఎ% రీయాజ్, ఉస్మాన్, , బట్టా రాజా, పఠాన్ జమీర్, గుడిపల్లి వాణి, వేములకొండ శ్రీను, మల్లెంపూడి శ్రీనివాస్, ఏలూరి నరేంద్ర, హాఫీజ్,వీర్రాజు, ఏడుకొండలు,పునయ్య, బాషా, రమేష్ నాయుడు మల్లికా, సుఫియా,నాగ మల్లికా, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల గ్రామంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : సంస్కృతి సంప్రదాయాలు నడుమ తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి వేడుకలు దుగ్గిరాల గ్రామంలో ఘనంగా జరిగాయి. దుగ్గిరాల్లో దుగ్గిరాల వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా జరుగుచున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా దోస్త్ సంక్రాంతిసంబరాలు కనులు పండుగగా నిర్వహించడంతో గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి .గ్రామంలోని కళాశాల గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఆటల పోటీల్లో మండలంలోని పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు .భక్తి పాటలతో భోగిమంటలు వేశారు. తదనంతరం గ్రామంలో ఎడ్లబండలతో ఊరేగింపుగా. జెండా చెట్టు మీదుగా కళాశాల గ్రౌండ్ కు చేరుకున్నారు .సాంప్రదాయ బద్ధంగా ఏర్పాటు చేసిన భోగిమంటలను నిర్వహించారు. కళాశాల విద్యార్థులు కోలాటంతో భోగిమంటలు వేశారు .సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళ లకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు .అదేవిధంగా కబడ్డీ వాలీ బాల్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలలోనీ, కళాశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దోస్త్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయని అన్నారు .వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన సమాజానికి సేవలు అందించిన పలువురుని ఈ సందర్భంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు .కులమతాలకు అతీతంగా గ్రామాభివృ.ద్దే ద్యేయంగా విద్య వైద్యంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభి నందినీయమని దోస్త్ ని ఆదర్శంగా తీసుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ నాన్నప.నే ని నాగేశ్వరావు నిమ్మగడ్డ ఉపేంద్ర ,జంపాల సుబ్బారావు, గూడూరు వెంకటరావు, వల్లూరు నరసింహారావు, జంపాల జవహర్, కే.సరలాదేవి, వెనిగళ్ళ. శ్రీకృష్ణ ప్రసాద్, దోస్తు కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పండుగ భోగి..పాలకుడేమో మానసిక రోగి



తుళ్లూరు మేజర్ న్యూస్ : పండుగ భోగి..పాలకుడు మానసిక రోగి. ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంసానికి జగన్ నాంది పలికారు. దేవతల రాజధాని అమరావతిని రాక్షసులు చెరబట్టారు. ప్రజా సంక్షేమ పాలన మళ్లీ అమరావతి నుండే ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో సంపద సృష్టించడమే టీడీపీ-జనసేన లక్ష్యం' అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని గ్రామమైన మందండంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. 'తెలుగు జాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం' పేరిట గోల్డెన్ రోల్ స్కూల్ ఆవరణలో భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు రాజధాని ప్రాంత రైతులు గంగిరెద్దులు, పొంగళ్లతో ఘనస్వాగతం పలికారు. మహిళలు వేసిన ముగ్గులను ఇరు నేతలు కాసేపు తిలకించారు. భోగి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూఅడుగడుగునా రాజధాని రైతులకు అవమానం సంక్రాంతి పండుగ రాజధానిలో జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఒకవైపు సంతోషం..మరోవైపు బాధ కూడా ఉంది. మళ్లీ భవిష్యత్తు మనదే..అమరావతి కేంద్రంగా రాష్ట్రంలో త్వరలో పరిపాలన జరుగుతుంది. సంక్రాంతి అనగానే మనకు గుర్తొచ్చేది పాడి పంటలు. ఇంటికి వచ్చిన బంధువులతో కుటుంబ సమేతంగా సంక్రాంతి జరుపుకుంటాం. మీరు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి నారావారిపల్లె రావాలని నా సతీమణి 30 ఏళ్ల క్రితం చెప్పింది. పాతవస్తువులు, పనికిరానివి భోగిలో వేసి పాపాలు తొలగిపోవాలని కోరుకుంటాం. ప్రభుత్వ అసమర్థత, విధ్వంస విధానాల వల్ల ప్రజలు వెనక్కి వెళ్లిపోయారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా..కానీ ఇలాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు..అన్నింటినీ నాశనం చేశాడు..దానికి ఉదాహరణ అమరావతి రాజధానే. పగవాళ్లు కూడా పడనన్ని ఇబ్బందులు భూము లిచ్చిన రైతులు పడ్డారు..అడుగడుగునా అవమాన పడ్డారు. రాష్ట్ర రాజధాని కోసం 35 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. ఉదారంగా ముందుకు వచ్చి భూములిచ్చిన మిమ్మల్ని రాజధానిలో భాగస్వామ్యం చేసి పేదరికం నుండి బయటకు తీసుకురావాలని చూశాను..కానీ ప్రభుత్వం మారడంతో అనుకున్నది జరగలేదు.

### వైసీపీకి కౌంట్ డౌన్ ప్రారంభం

భోగిలో చీకటి జీవోలన్నీ తగలబెట్టాం. రాష్ట్ర రాజధానిగా రాజధాని అమరావతే ఉంటుంది. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి, సంపద సృష్టించే కేంద్రంగా అమరావతి మారుతుంది. రాష్ట్ర ప్రజలకు అందించే సంక్షేమ పాలన ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. అమారావతి దేవతల రాజధాని..దాన్ని రాక్షసుడు చెరబట్టాడు. 87 రోజులే ఉంది..ఇక్కడి నుండే కౌంట్ డౌన్ ప్రారం భమైంది. రాష్ట్రానికి శుభగడియలు తలుపు తడుతు న్నాయి. రాజకీయ హింస, అక్రమాలు, మోసపు హామీలు, అధికార మదం, జగన్ అహంకారాన్ని కూడా భోగిలో తగలబెట్టాం. ధరల పెరుగుదల పేదలను పట్టి పీడిస్తోంది. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిని రోడ్డుపై నిలబెట్టారు.. ఇది ప్రభుత్వ అహంభావం. యువతకు ఉపాధి కల్పించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఒక పక్క భోగి..రేపు సంక్రాంతి. సంక్రాంతికి మళ్లీ వెలుగులు రావాలని పెద్దలకు పూజలు చేస్తాం. కనుమ రోజు పశువులకు పూజలు చేసి పశుసంపద పెరగాలని ఆకాక్షిస్తాం. సుసంపన్నమైన సాంప్రదాయం తెలుగు వారి సొంతం.

### పేదవాడు పండుగ చేసుకోలేని పరిస్థితి

పండుగ కూడా సరిగా జరుపుకోలేని పరిస్థితిలో పేదలు ఉన్నారు. 6 రకాల వస్తువులతో మన ప్రభు త్వంలో సంక్రాంతి కానుకు ఇచ్చాం. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుక అందించాం. వాటిని ఈ ప్రభుత్వం రద్దు చేసింది.. పండుగ జరుపుకోలేనంతగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజల్, విద్యుత్, పన్నుల మోత మోగిపోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వ బాదుడు దెబ్బకు పేదవాడు బతికే పరిస్థితి లేదు. రూ.10 ఇచ్చి వంద దోచుకుంటున్నాడు .టీడీపీ-జనసేన వచ్చాక రూ.15 ఇచ్చి దాన్ని రూ.100 చేసే విధానం తీసుకొస్తాం. వందను వెయ్యి... వెయ్యిని పది వేలకు పెంచేలా..సంపద సృష్టికి చర్యలు చేపడతాం. రాజధానికి ఇచ్చిన 35 వేల ఎకరాల భూమిలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే భూమి పోగా..ఇంకా 8 వేల ఎకరాలు మిగులుతుంది. ఈ 8 వేల ఎకరాలను కొద్దికొద్దిగా అమ్ముకుంటే లక్షకోట్ల సంపద వస్తుంది. ఎకరా రూ.30 కోట్లకు అమ్మితే రూ.3 లక్షల కోట్ల సంపద వస్తుంది. హైటెక్ సిటీ ఎదురుగా 25 ఏళ్ల క్రితం ఎకరా లక్ష ఉండేది.. ఇప్పుడు వంద కోట్లు అమ్ముతోంది. ఇది సంపద సృష్టించే మార్గం.

### ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసానికి నాంది

కూల్చడం తప్ప..నిర్మిచడం తెలియని వ్యక్తి జగన్. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలే దు.. పంట కొనుగోలు చేయడం లేదు..వరదలు వస్తే వారివైపు చూడటం లేదు. రాష్ట్రంలో 466 మండలాల్లో కరువు వస్తే...106 మండలాల్లోనే ఉంది అని చెప్పి కేంద్ర సాయం కూడా తీసుకో లేదు. మనం కట్టిన అసెంబ్లీలో సమావేశాలు, సచి వాలయంలో మంత్రిమండలి నిర్వహిస్తున్నారు. హైకోర్టు భవనం కూడా నిర్మించాం. రాజధానిలో ఐదేళ్ల క్రితం కట్టిన బిల్డింగులు చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది. రోడ్లను కూడా తవ్వుకుపో తున్నారు. హైకోర్టు జడ్జిల కోసం నిర్మించిన ఇళ్లను కూడా పూర్తి చేయలేదు. 3 రాజధానుల పేరుతో విశాఖ పోతున్నామంటున్నారు. రాజధాని రైతుల గెలుపు 5 కోట్ల ఆంధ్రులు, తెలుగుజాతి గెలుపు. తెలుగుజాతి కోసం మీరు త్యాగం చేశారు...మీ త్యాగం వృధా కాదని ఆకాంక్షిస్తున్నా. 3 రాజధాను లు ప్రపంచంలో ఎక్కడా లేవు. ఎన్నికల ముందు అమరావతి రాజధానిగా ఉంటుంది..ఇక్కడే ఇళ్లు కట్టుకుంటున్నా అన్నాడు. కానీ అధికారంలోకి రాగానే 3 ముక్కలాట ఆడుతున్నారు.

### ఆర్థిక రాజధానిగా విశాఖ..కర్నూలులో హైకోర్ట్ బెంచ్

విశాఖను ఆర్థిక రాజధానిగా చేసే బాధ్యత తీసుకుం టాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసి పూర్వవైభవం తీసుకొస్తాం. జగన్ కు ఓటేశాక అందరి నెత్తిన చేయిపెట్టి భస్మం చేస్తున్నాడు. ఇంకా బతికే ఉన్నాం..సంతోషించాలి. మళ్లీ ఒక్కటే అవకా శం ఉంది..87 రోజులు ప్రతి ఒక్కరూ ఆలోచించి కులం, మతం, ప్రాంతానికి అతీతంగా ఒకే దారికి రావాలి. వైసీపీ విముక్త రాష్ట్రంగా అంతా పని చేయాలి. పోలీసులు కూడా అరాచకాలు చేశారు. రైతులకు జిందాబాద్ కూడా పోలీసులు త్వరలో కొడతారు. ఇదే ప్రజాస్వామ్య విశిష్టత. పోలీస్ వ్యవస్థ మారాలి. దుర్మార్గుడి చేతిలో బలైపోయారు. అప్రతిష్టపాలు అయ్యారు. సంక్రాంతి సంకల్పం చేయాల్సింది మొదట పోలీసులే. మీరు మారకుంటే ప్రజలు, ప్రజాస్వామ్యమే మిమ్మల్ని మారుస్తారు. రాజధాని కోసం ఆడబిడ్డలు ఆందోళన చేస్తుంటే డ్రోన్ లు బాత్రూంల పైకి పంపారు. ఈ సమావేశానికి స్థలం ఇచ్చిన యజమాన్యాన్ని కూడా బెదిరించారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసి సీఐడీ చేసి కొట్టి జైలుక పంపారు. ఒక ఎంపీని సొంతూరు రాకుండా ఐదేళ్లుగా ఢిల్లీలోనే ఉన్నారు. హైకోర్టు ఆదేశాలతో సొంతూరు వెళ్లాల్సి వచ్చింది. ప్రభుత్వ తప్పిదాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన యశస్వి అనే యువకున్ని విమానాశ్రయం లో అరెస్టు చేశారు. అమెరికా పోకుండా అడ్డుకుని పాస్ పోర్టు లాక్కున్నారు.

### రాజకీయాలకు అర్హత లేని వ్యక్తి జగన్

అమరావతి ఒక వర్గం, కులం, మతానిది కాదు.. అన్ని వర్గాలకోసం అమారావతి ఉంది. ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే విధంగా తెలంగాణ ఉం దంటే దానికి 25 ఏళ్ల క్రితం వేసిన పునాది. మా ఆలోచన ఒకటే..తెలుగుజాతి నెంబర్ 1 గా ఉండాలి. 2047 నాటికి తెలుగుజాతి నెంబర్ 1 గా ఉండాలన్నదే మా ఆశయం. ఈ పండుగ 3 రోజులు సంకల్పం చేయండి. ఈ మానసిక రోగిని వదిలించుకోవడం మన బాధ్యత. సాధారణ మాన వులు అయితే ఎవరూ ఇలాంటి పాలన చేయరు.. మానసిక రోగులు మాత్రమే చేస్తారు. పోలీసులు యాక్షన్ తీసుకోవాల్సింది..మానసిక రోగిపైనే.. పేదలపై కాదు. రాబోయే రోజుల్లో ఇక్కడే సంక్రాం తి జరుపుకుంటాం. రాజకీయాలకు అర్హతలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నాడు." అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...

నాలుగేళ్లుగా రాష్ట్రానికి పీడపట్టింది...ఆ పీడ వదిలే సమయం వచ్చింది. రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో కాల్చివేశాం. మీ కష్టాలు నాకు తెలుసు..మీపై జరిగిన దాడి, అనుచిత వ్యాఖ్యలు చేసిన, లాఠీలతో కొట్టిన ఘటనలు నన్ను కలిచివే శాయి. మీ ఆవేదన చూడలేకనే టీడీపీ-జనసేనను కలిశాయి. ప్రతి ఆడబిడ్డకు హామీ ఇస్తున్నాం..ఏ ఉద్దేశ్యంతో మీరు రాజధానికి భూములిచ్చారో దాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. బంగారం లాటి రాజధాని నిర్మించుకుందాం. ప్రతి సారి జై అమరావతి అన్నప్పుడల్లా జై ఆంధ్ర నినాదాన్ని కూడా లేవనెత్తాలి. జై అమరావతి అన్న ప్రతిసారి అది అమరావతి సమస్యగా అనుకుంటున్నారు.. కానీ ఇది 5 కోట్ల మంది సమస్య. మీకొచ్చిన కష్టం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వాసులకు రావొచ్చు.. కడపలోని పులివెందుల వాసులకూ రావొచ్చు. యువజన శ్రామిక రైతు అని పార్టీలో పేరు పెట్టుకున్నారు తప్ప..రైతులకు ఏమీ చేయలేదు.

### టీడీపీ-జనసేన ప్రభుత్వంతో బంగారు భవిష్యత్తు

రాజధాని రైతులకు మొదట ద్రోహం చేశారు, భవన నిర్మాణ కార్మికులకు ద్రోహం చేశారు. ఐదేళ్లుగా డీఎస్సీ లేదు..కానిస్టేబుల్ నోటిఫికేషన్ లేదు. ఉపాధి అవకాశాలు లేవు. మీకు కౌలు రాకుంటే మేము పోరాడాం. మరోసారి వైసీపీ వస్తే రాష్ట్రానికి చీకటి భవిష్యత్తు వస్తుందనే టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. రెండు పార్టీలు కలవకూడదు అని ప్రయత్నం చేశారు. సుస్థిర ప్రభుత్వాన్ని టీడీపీ-జనసేన ఏర్పాటు చేసి బంగా రు భవిష్యత్తు ఇస్తాం. జనసేన రైతులకు అండగా ఉంటుంది..కౌలు రైతులకు స్వయంగా లక్ష దాకా అందించాం. యువత, మహిళలు, రైతులు, అం దరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నా. తెలంగాణ ప్రజలకు కూడా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపు తున్నా. వచ్చే యేడాది టీడీపీ-జనసేన ప్రభుత్వం లో ఇక్కడే సంక్రాంతి సంబరాలు చేసుకుందాం." అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# దంత వ్యాధుల్ని, సమస్యల్ని నిర్లక్ష్యం చేయకండి - డాక్టర్ జె.పి .భరత్




గుంటూరు, మేజర్ న్యూస్: మన నోటిలో ఎన్నో రకాల సూక్ష్మజీవులు ఉంటాయని నోరు పరిశు భ్రంగా ఉంచుకోకపోతే, ఆ క్రిములు దంతాలపై, చిగుళ్ళపై , దవడల పై ప్రభావం చూపి అనేక రకాల వ్యాధులకు కారణం అవుతాయని కృప డెంటల్ క్లినిక్, దంత వైద్య నిపుణులు డాక్టర్ జె.పి. భరత్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్. ఓ సమావేశం మందిరంలో ఎస్.హెచ్.ఓ .హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో డాక్టర్ భరత్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఎస్. హెచ్ .ఓ అధ్యక్షులు డాక్టర్ టి సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ జె.పి.భరత్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహ పద్ధతులు ,దీర్ఘకాలం మందులు వాడే వారిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల సూక్ష్మజీవులు మరింత విజృంభించి కొన్ని రకాల ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తాయని చెప్పారు. దంత సమస్యలు గుర్తించిన వెంటనే దంత వైద్యుని సంప్రదించి జీవితాంతం దంతాలను పరిరక్షించుకోవాలన్నారు. సభలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి.ధనుంజయ రెడ్డి, ఎస్ హెచ్ ఓ అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, వైద్య శిబిరంలో వి. సదాశివరావు , కంచర్ల బాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు . సభానంతరం డాక్టర్ జె.పి.భరత్ దంత సమస్యల బాధితులను పరీక్షించి ,ఉచిత వైద్య సలహాలు అందజేశారు.

# అంబరాన్నంటిన జిఎంసి సంక్రాంతి సంబరాలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగర పాలక సంస్థ సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో భోగి సందర్భంగా ఆదివారం చేపట్టిన సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే భోగి మంటలు వెలిగించడంతో సంబరాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. సంబరాల సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, పండుగ వాతావరణను తలపించేలా రంగ వల్లులు, చెరుకు గడల అలంకరణ, అతిథు లకు సన్నాయి మేళాలతో స్వాగతం, గంగిరెద్దుల, డప్పు కళాకారుల విన్యాసాలు, కోడి పుంజుల ఆట లు, చిన్నారులకు భోగి పండ్లతో నగరవాసులకు గత సంస్కృతి, సంప్రదాయాలను జ్ఞప్తికి తెచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడు తూ పండగల సందడి అంటే పల్లెటూర్లేనని, గుం టూరు నగరపాలక సంస్థ సంక్రాంతి సంబరాలతో నగరవాసులకు కూడా పండగ వాతావరణం తెచ్చిందన్నారు. నేటి తరానికి నాటి సంస్కృతి, సం ప్రదాయాలను తెలియచేసేలా సంబరాలు జరుగు తున్నాయని, నగరవాసులు కుటుంబ సభ్యులతో సంబరాల్లో పాల్గొని సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారికి అతి ప్రధానమైన పండగ అని, కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి సొంత గ్రామాలకు వచ్చి పండగ జరుపుకుంటారన్నారు. జిఎంసి గత ఏడాది




కూడా సంక్రాంతి సంబరాలను అద్భుతంగా నిర్వ హించారన్నారు. ఎంపి (రాజ్యసభ) అయోధ్యరా మిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పం డుగ సంక్రాంతి అని అటువంటి పండుగ గుం టూరు నగరంలో జరుగుతుందని, నగర ప్రజలు సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఆస్వాదించాలన్నారు. ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి అంటేనే తెలుగు ప్రజల పండుగ అని, సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాలలో జరిగే పండుగ శోభను నగర పాలక సంస్థ గుంటూరు నగర ప్రజలకు చేరువ చేసిందన్నారు. మేయర్ మాట్లాడుతూ, గత ఏడాది సంక్రాంతి సంబరాలను అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకున్నామని, ఈ ఏడాది కూడా అన్ని వయస్సుల వారిని అలరించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహపూరిత తంగా సాంప్రదా య క్రీడలు కళారూపాలు, సాం స్కృతిక కార్యక్రమాలతో ప్రతి రోజు పండుగ వాతావరణం ఉం టుందన్నారు. ఎంఎల్ఏ మద్దాలి గిరిధర్ మాట్లాడుతూ, పండగలు ప్రజల్లో ఐక్యతా భావాన్ని, కుటుం బ విలువలను చాటిచెప్తాయన్నా రు. జిఎంసి సంక్రాంతి సంబరా ల్లో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు అన్ని వర్గాలను అల రిస్తున్నాయని పేర్కొన్నారు. ఎం ఎల్ఏ ముస్తఫా మాట్లాడుతూ సంక్రాంతి ప్రపంచంలోని తెలుగు ప్రజలందరికీ ముఖ్యమైన పండగ అని, జిఎంసి సంక్రాంతి సంబ రాల ద్వారా పండగ ఉల్లాసాన్ని ప్రజలు ఆస్వాదిస్తున్నారన్నారు. అనం తరం జరిగిన సంబరాల్లో మేయర్ కావటి శివనాగమ నోహర్ నాయుడు, ఎంఎల్ఏలు మద్దాలి గిరిధర్, ముస్త ఫాలు పాటలకు నృత్యాలు చేస్తూ, హరి దాసు వేషధారణతో ప్రజలను అలరించారు. కార్యక్ర మంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్. శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. సుందర రామి రెడ్డి, డి.ఈ.ఈ. మహ్మద్ రఫిక్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రాము



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ ఆర్ సీతారామాంజ నేయులు (లాల్పురం రాము) ప్రజలకు, బ్యాంక్ అధికారులు, సిబ్బందికి సం క్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రు లతో కలిసి పర్వదినాన్ని సంతోషంగా చేసుకోవాలని సూచించారు. జగన్ ప్రభుత్వం నిత్యం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని సందర్భంగా రాము వివరించారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



గుంటూరు, మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాల్లో. భాగంగా ఆదివారం సాయంత్రం గుంటూరు కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన చిన్నారుల కూచిపూడి, భరత నాట్యాలు, జుంబా డ్యాన్సు ప్రేక్ష కులను. విశేషంగా ఆకట్టుకున్నా యి.. జబర్దస్త్ ఇమ్మానుయేల్ చే ఆనందో బ్రహ్మ కామెడీ, వెంకి మంకీ టాకింగ్ డాల్, జబర్దస్త్ ఆనంద్ చే మిమిక్రి, డాన్స్ క్రి, హాస్యవల్లరి, జబర్దాస్త్ శాంతి స్వరూప్ ఆట పాట కామెడీ టానిక్, జబర్దస్త్ కిరణ్, వైరైటీ డ్రెస్సింగ్ డాన్స్, హేలోమేన్ షో మరియు టు హెడ్స్ డాన్స్, ప్రముఖ మేజీషియన్ శ్యాం డోవ్ యాక్ట్ మ్యాజికల్ షోలతో నగరవాసులను అలరించారు.

## ఘనంగా పుట్టలమ్మ తల్లి సంక్రాంతి సంబరాలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం చల్లావారిపాలెం గ్రామంలో శ్రీ పుట్టలమ్మ తల్లి సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారి ఊరేగింపు మహోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఊరేగింపులో దేవతామూర్తుల వేషధారణలు, కనక తప్పట్లు, డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయ కమిటీ చైర్మన్ ఇంటూరి అంజిరెడ్డి, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయం పరిసర ప్రాంతాలను రంగురంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మాజీ మంత్రి కన్నా



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం 57వ డివిజన్లో టిడిపి నాయకులు నందూరి సుబ్రహ్మణ్యేశ్వర రావు గారు నిర్వహి స్తున్న సంక్రాంతి సంబరాలు కార్యక్రమాల్లో మాజీ మంత్రి వర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ గారితో కలిసి పాల్గొన్న గుంటూ రు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు ముగ్గుల పోటీల లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం 57వ డివిజన్లో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన మహిళలకు అభినందనలు తెలుపు తున్నానని రానున్న రోజుల్లో ఈ అరాచక పాలన పోయి అభివృద్ధి పాలన వచ్చే విధంగా మహిళా మణులు అందరూ తోడ్పడాలని ఈ రాష్ట్రానికి చంద్ర బాబు నాయుడు గారి అవసరమా ఎంతో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పూరి కిరణ్, చాట్ల విజయబాబు, పల్లెపోగు రమేష్, ఖాసిం బాబు, మణికంట, విజయలక్ష్మి, హనుమాయమ్మ, లక్ష్మి మరియు జనసేన పార్టీ నాయకులు గద్దంరోశయ్య, రాజా, అంకమ్మ,పోగిరి మని,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మేయర్



గుంటూరు, మేజర్ న్యూస్ : నగర ప్రజలకు గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయు డు ఆదివారం నగర ప్రజలకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలందరూ సంక్రాంతి పండుగని భోగభాగ్యా లతో, సుఖ సంతోషాలతో, కుటుం బ సభ్యులందరితో కలిసి జరుపుకోవాలన్నారు. ఈ సంవత్సరం అంతా కూడా ప్రజలకు మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు.

## ఆళ్ల, మోదుగులకు శుభాకాంక్షలు తెలిపిన దయాసాగర్



గుంటూరు, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివా రం సాయంత్రం, మచిలీప ట్నం పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసా గర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్, ప్రాంతంలో ఉంటున్న గుంటూరు,, కృష్ణా జిల్లాల వై. యస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ్యులు శ్రీ.ఆళ్ళా అయోధ్యరామిరెడ్డినీ, మాజీ లోక్ సభ సభ్యులు .మోదుగుల వేణుగోపాలరెడ్డి ని స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


గాజు గ్లాసు గుర్తుకే
మన ఓటు
మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు
జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు
వీర మహిళలకు, అభిమానులకు
చేనేత కార్మికులకు
శుభాకాంక్షలు
2024
HAPPY NEW YEAR
సంక్రాంతి
శుభాకాంక్షలు
మీ... చిల్లపల్లి శ్రీనివాసరావు
జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం ఛైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్


BAPUJI VIDYALAYAM
MANGALAGIRI
Effective Teaching... Easy Learning...
ENGLISH MEDIUM
BAPUJI
VIDYALAYAM
(Recognised by the Govt. of A.P.)
"ఉత్తమ విద్య... అత్యుత్తమ క్రమశిక్షణ"
అనే లక్ష్యంతో నడుపబడుచున్న విద్యాసంస్థ
మన "బాపూజీ విద్యాలయం"
Near Tenali Bypass Junction, Srisaila Nagar Road
MANAGALAGIRI, Ph : 9247042344
NURSERY to 10th CLASS
❖ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలతో మరియు
సనాతన ధర్మాలకు అనుగుణంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో,
❖ సువిశాలమైన ప్రాంగణం కలిగి, అధునాతన వసతులతో...
నూతన హంగులతో... నాణ్యమైన విద్యని అందిస్తూ...
❖ మంగళగిరి-తాడేపల్లి పరిసర ప్రాంతంలో నూతన మేనేజ్‌మెంట్
ఆధ్వర్యంలో నడపబడుచున్న మన నేటి-మేటి విద్యాలయం
Y.Thulasiramm M.com., LLB.
Chairman: Bapuji Educational Academy
Y. Sujatha, M.A.,LL.B,. Director,
Secrerary cum Correspondent
Bapuji Educational Academy
ADMISSION OPEN
Salient Features
- Experienced, Devoted and Creative Staff.
- Well Furnished School Library.
- Games and Yoga.
- Co-Curricular Activities.
- CCTV Surveillance.
- Generator / RO Water Facility.
- Play way Class with Modern Equipments like LED.
Special Features
- Spacious Class rooms and Playground.
- Personality & Skill Development Training.
- Canteen facility in Campus.
- Transportation facility for Local and Non Local areas.
(Conditions Apply)